
నేటి నుంచి అక్కినేని శతజయంత్యుత్సవం


ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): అక్కినేని కల్చరల్ అసోసియేషన్ రాజమహేంద్రవరం నిర్వహణలో నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ఉత్సవం బుధవారం నుంచి 2024 సెప్టెంబర్ 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని అక్కినేని అభిమాని అడబాల మరిడయ్య మంగళవారం ప్రకటనలో తెలిపారు. స్థానిక జిత్‌మోహన్‌మిత్ర కళావేదికలో బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి అక్కినేని శతజయంతి ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు.


పుష్కరాల రేవులో సిరి గణపతి


ఆర్యాపురం సత్యనారాయణ స్వామి గుడి వద్ద


దేవీచౌక్ పాత ఆంధ్రాబ్యాంక్ సమీపంలో..


నల్లమందు సందులో..


టౌన్ హాల్ వద్ద..


నాళం భీమరాజు వీధిలో..

జై జై గణేశా..

- ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు
- వాడవాడలా పందిళ్లు ఏర్పాటు
- కొనసాగుతున్న ప్రత్యేక పూజలు

సీటీఆర్‌ఐ: వినాయక చవితి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నగరంలోని ప్రముఖ ఆలయాలతో పాటు, వాడవాడలా ఏర్పాటు చేసిన పందిళ్లలో గణనాథులు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పలుచోట్ల వినాయక ఉత్సవాలలో పాల్గొన్నారు. శృంగేరి జగద్గురు మహాసంస్థానం, శారదా పీఠం, శంకమఠంలో రత్నగర్భ గణపతి, వంకాయల వారి వీధిలో వెలిసిన అష్టసిద్ధి వినాయక ఆలయం, పుష్కర ఘాట్‌లో రాజమహేంద్రి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు రెండు టన్నుల ధాన్యంతో రూపొందించిన సిరి గణపతి విగ్రహాలను దర్శించడానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. పుష్కరఘాట్‌లో సిరి గణపతికి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు పూజలు చేశారు.


పుష్కరఘాట్‌లోని సిరి గణపతి ప్రాంగణంలో పూజలు చేస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా దంపతులు


లలితానగర్‌లో గణనాథుని విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్ తదితరులు


రాజేంద్ర నగర్‌లో స్వామిని దర్శించుకున్న షర్మిలారెడ్డి


ధవళేశ్వరంలో గణనాథున్ని దర్శించుకున్న డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్

కడియం: వినాయక చవితి వేడుకలు మండలంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం నిర్ణీత ముహూర్తానికి గణనాథులను శాస్త్రోక్తంగా ఉత్సవ పందిళ్లలో ప్రతిష్ఠించారు. వేద పండితుల సమక్షంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన కడియంలో పోస్టాఫీసు వీధి, కడియపులంక మునలమ్మ ఆలయం, దుళ్ల శివాలయం వీధిలోని లక్ష్మీగణపతి ఉత్సవ పందిరి తదితర చోట్ల గణనాథులకు పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్త

ధవళేశ్వరం: ఘనంగా వినాయక చవితి పర్వదినాన్ని సోమవారం ధవళేశ్వరంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పలు కూడళ్లలో వినాయక పందిళ్లు ఏర్పాటు చేసి విగ్రహాలను నిలబెట్టారు. డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు, వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. గొల్లపేట, బస్టాండ్ సెంటర్ తదితర ప్రాంతాల్లో గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

- రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్
- కడియపులంకలో గడప గడపకూ..

కడియం: రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్, ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. కడియపులంక పంచాయతీ పరిధిలోని సచివాలయం-1లో మంగళవారం మూడోరోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చందన నాగేశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను 98 శాతం సీఎం జగన్ అమలు చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఏ సంక్షేమ పథకం కావాలన్నా అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా ఫలితం ఉండేది కాదన్నారు. నేడు మన ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లోనే నగదు బదిలీ చేస్తోందన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీల విషయంలో ప్రజలు సూచించిన విధంగా నిధులు మంజూరు చేస్తామన్నారు. గ్రామాల రూపు రేఖలను మార్చే గొప్ప వేదికగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిలుస్తుందని తెలిపారు. సచివాలయం కన్వీనర్లు ఆరేటి వెంకటరావు, ఆలమూరు శ్రీను, చీకట్ల మాసరయ్యతో కలిసి చందన నాగేశ్వర్ ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణు చక్రవర్తి, కడియపులంక సొసైటీ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను, వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ ఈలి గోపాలం, పార్టీ నాయకులు ఊటుకూరు శైలజ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, అయినవిల్లి వెంకటేశ్వరరావు, బోడపాటి సత్యనారాయణ, కొత్తపల్లి శివాజీ, తిరుమలశెట్టి వాసు, అయితిరెడ్డి అయ్యప్ప, ముత్యం జగదీష్, బోడపాటి మూర్తి, సింగంశెట్టి శ్రీను, పంతం నాగేశ్వరరావు పాల్గొన్నారు.


కడియపులంకలో ప్రజలతో మాట్లాడుతున్న చందన నాగేశ్వర్

చంటియ్య సేవలు అభినందనీయం

కడియం: ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న సత్యదేవ నర్సరీ అధినేత పుల్లా చంటియ్యను వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్, ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ మంగళవారం అభినందించారు. స్వయంగా చంటియ్యను కలిసిన చందన శాలువాతో సత్కరించారు. నర్సరీ రంగంలో చంటియ్య సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, పార్టీ నాయకులు కొత్తపల్లి శివాజీ, సింగంశెట్టి శ్రీను, తిరుమలశెట్టి వాసు తదితరులు ఉన్నారు.

గ్యాస్ సిలెండర్లు స్వాధీనం

కంబాలచెరువు: మోరంపూడి చైతన్య నగర్‌లోని దుర్గాదేవి ఫుడ్ పాయింట్‌పై మంగళవారం విజిలెన్స్ అధికారులు దాడి చేశారు. అక్కడ గృహావసరాలకు వాడే ఆరు డొమెస్టిక్ సిలిండర్లను కనుగొన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని హోటల్ యజమాని యెల్లిపిల్లి సత్యమూర్తిపై కేసు నమోదు చేశారు. రీజినల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌చార్జి అధికారి కె.కుమార్ మాట్లాడుతూ గృహావసరాలకు వాడే గ్యాస్ సిలెండర్లను వ్యాపారాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

సైనిక్ క్యాంప్‌నకు విద్యార్థులు

కంబాలచెరువు: ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా థల సైనిక్ క్యాంప్‌నకు ఎనిమిది మంది ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఈసుబ్ బాషా షేక్ మంగళవారం ఆ వివరాలు తెలిపారు. కళాశాలకు చెందిన విధేయ్, సత్యనారాయణ, అఖిల్, హరి వీరేంద్ర, అలేఖ్య, ఉషారాణి, అరుణ, భవానీ ఎంపికయ్యారన్నారు.

ధన్యవాదాలు

సీటీఆర్‌ఐ: మహిళా బిల్లుకు ఆమోదం తెలిపి, లోక్ సభలో ప్రవేశ పెట్టినందుకు ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర కేబినెట్‌కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ ప్రతిభను కనబరుస్తున్న మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం స్వాగతిస్తున్నామన్నారు. అలాగే బీసీ బిల్లు, బీసీ మహిళా సబ్ కోటా విషయంలో కూడా న్యాయం చేయాలన్నారు.

చర్చి వార్షికోత్సవం

ప్రకాశం నగర్: కెథడ్రల్ చర్చి పదో వార్షికోత్సవం, బైబిల్ మిషన్ అధ్యక్షుడు బిషప్ ఎస్.విజయరాజు జన్మదిన వేడుకలను మంగళవారం వై.జంక్షన్‌లోని కెథడ్రల్ చర్చ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున విశ్వాసులు హాజరయ్యారు. ఆనంద పాల్, షాలేమురాజు పాల్గొన్నారు.

పారదర్శకంగా..

రాజమహేంద్రవరం సిటీ: ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం సక్రమంగా, పారదర్శకంగా జరుగుతోందని ఈఆర్వో, కమిషనర్ దినేష్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులతో ఆయన సమావేశమయ్యారు.

చట్టాలపై అవగాహన

కంబాలచెరువు: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూష కుమారి నగరంలోని పలు పాఠశాలల్లో మంగళవారం న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాలలోని పోస్ట్ మెట్రిక్, ఎస్టీ వసతి గృహాలను పరిశీలించారు.

చైతన్య స్కూల్ వద్ద తల్లిదండ్రుల ఆందోళన

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులో మూసివేసిన చైతన్య స్కూల్‌ను త్వరితగతిన పునఃప్రారంభించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం మోరంపూడిలోని చైతన్య స్కూల్ వద్ద ఆందోళన చేపట్టారు. ఆ క్యాంపస్‌కు అనుమతులు లేకపోవడంతో విద్యాశాఖాధికారులు సీజ్ చేశారని, 20 రోజులు గడుస్తున్నప్పటికీ యాజమాన్యం ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. త్వరితగతిన స్కూలను ప్రారంభించి, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మోరంపూడి చైతన్య స్కూల్ ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల తల్లిదండ్రులకు లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. ఈనెల 26న బొమ్మూరులోని స్కూల్‌ను పునఃప్రారంభిస్తామని, దీనికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. బొమ్మూరు క్యాంపస్ ప్రారంభం కాని ఎడల అక్కడి విద్యార్థులను రాజమహేంద్రవరంలో ఉన్న వివిధ బ్రాంచ్‌లలో సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో తల్లిదండ్రులు ఆందోళనను విరమించారు.


ఆందోళన చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

వైఎస్సార్ సీపీ నేతల నివాళి

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు యెనుముల త్యాగరాజు భార్య రమాదేవి మంగళవారం ఉదయం కన్నుమూశారు. ఆమె భౌతిక కాయానికి కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, ప్రముఖ న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి, నాగులపల్లి ఆశ, మత్సేటి ప్రసాద్, ఎస్.శ్రీనివాసరెడ్డి తదితరులు నివాళులర్పించారు.

శరవేగంగా అభివృద్ధి పనులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి వేగవంతంగా జరుగుతోందని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. స్థానిక 20వ డివిజన్ గోదావరి రోడ్డు నుంచి దోబీఘాట్ (పుంతరోడ్) వరకూ రూ.19.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చందన నాగేశ్వర్ మాట్లాడుతూ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించినప్పుడు.. రజకులు దోబీఘాట్ వరకూ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణం చేశామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మింది నాగేంద్ర, జిల్లా కార్యదర్శి కొప్పిసీడి రాజమౌళి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమా మహేశ్వర్, పార్టీ నాయకులు డబ్బింగ్ రమేష్, కక్కల రమేష్, చైతు, సోము, అనుసూరి రమణ, చిన్నరాజు, నరసింహులు, అంజిబాబు పాల్గొన్నారు.

మహిళ అరెస్ట్

రాజమహేంద్రవరం రూరల్: తాడితోటకు చెందిన బందారు వెంకటలక్ష్మి మద్యం, సారా అమ్ముతుండగా అరెస్టు చేసి, 32 మద్యం 180 ఎంఎల్ బాటిళ్లు, ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ రాజమహేంద్రవరం నార్త్‌స్టేషన్ సీఐ పీపీ రమణ తెలిపారు. కొవ్వూరు మండలం మద్దూరులంకకు చెందిన తొత్తరమూడి నవీన్ ఈమెకు సారా సరఫరా చేసినట్టు విచారణలో తెలిసిందన్నారు.

బ్లేడ్ బ్యాచ్ సభ్యులపై నిఘా పెట్టండి

ధవళేశ్వరం: బ్లేడ్ బ్యాచ్ సభ్యులపై నిఘా పెట్టాలని ధవళేశ్వరం పోలీసులకు ఎస్పీ ఎ.జగదీష్ ఆదేశించారు. ఆయన మంగళవారం సాయంత్రం ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ కె.మంగాదేవి ఎస్పీకి ఘన స్వాగతం పలికారు. కేసుల నమోదు, ప్రగతిపై ఎస్పీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్లేడ్ బ్యాచ్ సభ్యుల కదలికలపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారిపై ప్రమాద ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాల నివారణకు చర్యలను చేపట్టాలన్నారు. ఎస్సైలు ఎం.కేశవరావు, వి.క్రాంతికుమార్, ఏఎస్సై నాగేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే బొమ్మూరు, కడియం పోలీసు స్టేషన్లను ఎస్పీ తనిఖీ చేశారు.


కేసుల వివరాలు తెలుసుకుంటున్న ఎస్పీ జగదీష్

తొర్రేడు హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్రస్థాయి విలువిద్య, స్విమ్మింగ్ పోటీలకు తొర్రేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయుడు మేకా సాయిబాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు.
డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌లో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ విలువిద్య (ఆర్చరీ) పోటీలలో ఇండియన్ రౌండ్ విభాగంలో జిల్లాస్థాయి అండర్ 17 బాలురలో పి.యశ్వంత్ (9వ తరగతి) ప్రథమ, డి.పృథ్వీరాజ్ (10వ తరగతి) ద్వితీయ స్థానాల్లో, అండర్ 14 విభాగంలో ఎం.కార్తిక్ (8వ తరగతి) స్టాండ్‌బైగా, బాలికల విభాగం అండర్ 17లో రికర్వ్ విభాగంలో ఎస్‌కే నాజియా, అండర్ 14 విభాగంలో కె.అమూల్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారయ్యారు. స్విమ్మింగ్ అండర్ 17 విభాగం 100 మీటర్ల బ్యాక్‌లో ఐ.రవికిరణ్ (9వ తరగతి) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని తెలిపారు. ఆ విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ ఎం.కుమారిని అభినందించారు.